క్లుప్తంగా

ఘనంగా పోచమ్మ బోనాలు



జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాలు, పట్నాల ఉత్సవంలో భాగంగా ముందుగా శుక్రవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి పెద్దమ్మతల్లి ఆలయంలో బోనాలతో నైవేద్యం సమర్పించారు. ముదిరాజ్ కుల సంఘం పెద్దలు మొక్కులు చెల్లించారు. చొప్పరి శేఖర్, నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేత



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ధర్మారం: మండలంలోని పెర్కపల్లి, లంబాడి తండాబి గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి పలువురు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య అందించారు. వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



పూజల్లో అంతటి అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని స్వప్న కాలనీలో ఉన్న సాయిబాబా ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూజారులు ఉప్పర మల్యాల లక్ష్మణశర్మ, గుడ రమేశ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామివారి పల్లకిసేవ నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాశ్‌రావు, మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు మాటేటి కృష్ణప్రియ -సంజీవ్, ఎడవెల్లి భారతి-రాంరెడ్డి, మాదూరి అరుణ-ప్రసాద్, జూలూరి సునీత రాణి-అశోక్, వెంగళదాసు రజని-శ్రీధర్, అల్లెంకి విజయ-వైకుంఠం, మురళీధర్ రాజేంద్రప్రసాద్, రాంప్రసాద్, నాగేశ్వర్, సత్యనారాయణ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి- సత్యనారాయణ పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతు



మరమ్మతు చేయిస్తున్న అధికారులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఆర్‌ఎఫ్‌సీఎల్ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. స్పందించిన నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ రహదారికి మరమ్మతు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగు నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం జేసీబీతో రహదారికి మరమ్మతు చేశారు. శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, స్థానిక నాయకులు కందుల సతీశ్, రాజేశం, కుమార్ పాల్గొన్నారు.

అంతర్గాం టెక్స్‌టైల్ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

రామగుండం: అంతర్గాం స్పిన్నింగ్, వీవింగ్ మిల్లు టెక్స్‌టైల్ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని, కబ్జాలకు గురైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని శనివారం బర్మా, కాందిశీకుల సంక్షేమ సంఘం ప్రతినిధి ఇండి బిల్లి రవీందర్ ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. స్పిన్నింగ్, వీవింగ్ మిల్లులు మూతపడి 30ఏళ్లయినా తమకు పరిహారం అందలేదన్నారు. వీవింగ్ సొసైటీ నిధులతో నిర్మించుకున్న తమ క్వార్టర్లు శిథిలావస్థకు చేరాయని, క్వార్టర్లపై హక్కులను తమ పేర్లపై బదలాయించాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత టెక్స్‌టైల్ శాఖ అధికారులను ఆదేశిస్తానన్నారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

రామగిరి: మండలంలోని బేగంపేట, నాగేపల్లి, నవాబుపేట, సెంటినరీకాలనీ పన్నూరు ప్రాంతాల్లో నాటుసారా తయారు చేస్తున్న వారిపై దాడి చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నాటు సారా కేసులో పట్టుబడిన వారిని రామగిరి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.



గుండారం రిజర్వాయర్‌కు వెళ్లే దారిలో దెబ్బతిన్న కల్వర్టు కిందిభాగం



రాజాపూర్‌కు వెళ్లే దారిలో ఇరుకుగా ఉన్న కల్వర్టు

శిథిలావస్థలో ఎస్సారెస్పీ కాలువ కల్వర్టులు

కమాన్‌పూర్: మండల పరిధిలోని ఎస్సారెస్పీ కాలువలపై నిర్మించిన పురాతన కల్వర్టులు పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలే పరిస్థితి నెలకొంది. పెద్దపల్లి మండలం రంగాపూర్, సబ్బితం గ్రామాల పమీపంలోని డి-83 కెనాల్ నుంచి కమాన్‌పూర్ మండలానికి సాగునీరు అందించే ఎల్-36, ఎల్-37 ఉప కాలువలపై సుమారు 40ఏళ్ల క్రితం నిర్మించిన కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. కల్వర్టుల కింది భాగంలో పూర్తిగా బండ రాళ్లు కూలిపోయాయి. కల్వర్టులపై నుంచి భారీ వాహనాలు వెళ్లినప్పుడు కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు..

ఎస్సారెస్పీ కాలువలపై కట్టిన కట్టడాలు పూర్తిగా శిథిలావస్థకు చేరినా.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. కాలువలపై ఉన్న రహదారులను బీటీ, సీసీరోడ్లుగా మారినా కల్వర్టులకు మాత్రం మరమ్మతు చేయడం లేదు. రహదారుల నిర్మాణం చేపట్టిన సదరు కాంట్రాక్టర్లు తమకు కల్వర్టులతో సంబంధం లేదని, వాటి మరమ్మతు ఎస్సారెస్పీ అధికారులదేనని అంటున్నారు.

స్టేడియాన్ని మోడల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా చేస్తా



వాకర్స్‌తో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని: గోదావరిఖనిలోని సింగరేణి జవహర్‌లాల్ స్టేడియాన్ని రాష్ట్రంలోనే మోడల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా తయారు చేస్తానని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. శుక్రవారం స్టేడియంలో తన సతీమణి మనాలిఠాకూర్‌తో వాకింగ్ చేస్తూ వాకర్స్ అభిప్రాయాలను తెలుసుకున్నారు. వాకింగ్ ట్రాక్ మరమ్మతు, స్టేడియంలో రాత్రి వెలుతురు కోసం లైట్లు, పబ్లిక్ టాయిలెట్స్, చేయింజింగ్ రూమ్స్, మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక వాకింగ్ జోన్లు, గ్రౌండ్ డ్రైనేజీ, యువత కోసం ఆధునిక క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, వాకర్స్ పాల్గొన్నారు.

ఉదయం గోడ కూల్చివేత.. సాయంత్రం ఎన్టీపీసీ ఫెన్సింగ్



జేసీబీతో గోడ కూలుస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



ఫెన్సింగ్ వేస్తున్న ఎన్టీపీసీ సిబ్బంది

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఐదో డివిజన్ నర్రాశాలపల్లె వరకు రోడ్డు నిర్మాణానికి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్టీపీసీ రామగుండం సోలార్ ప్రాజెక్టుకు ఆనుకుని ఉన్న ప్రహరీని రోడ్డు విస్తరణ కోసం జేసీబీతో కూల్చివేశారు. ఎమ్మెల్యే జేసీబీతో కూల్చివేయగా సాయంత్రం ఎన్టీపీసీ యాజమాన్యం తమ సిబ్బందితో కూల్చివేసిన గోడ స్థానంలో ఫెన్సింగ్ వేశారు. దీంతో చిరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే గోడ కూల్చివేసినప్పటికీ ఎన్టీపీసీ సంస్థ ఫెన్సింగ్ వేయడంతో తమ పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆవేదన చెందుతున్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలు



జూలపల్లిలో ఆటల పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో సరస్వతి

జూలపల్లి: మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులను క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలను ఎంఈవో సరస్వతి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం పోటీల్లో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎం లక్ష్మణ్, పీఈటీలు దాసరి శ్రీనివాస్, మహేందర్, రమేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఆటో యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ గ్రామ ఆటో యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. స్థానిక పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో గత అధ్యక్షుడు అమరగొండ ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల్లో కచ్చు మాంకాళి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఉపాధ్యక్షుడిగా కొమ్మ కుమార్‌యాదవ్, కోశాధికారిగా మేకల అనిల్ యాదవ్ ఎన్నికయ్యారు. సభ్యులు ఆవుల పోచాలు, దామ రవి, భూమల్ల నరేశ్, నల్లల కనకరాజు ఉన్నారు.

• బీజేపీ నూతన మండల కమిటీ నియామకం

సుల్తానాబాద్‌రూరల్: బీజేపీ సుల్తానాబాద్ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా దొంగల శ్రీనివాస్‌రెడ్డి, పసెడ్ల రాజు, భూషణవేన మనోహర్, దాసరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శులుగా కొల్లూరి సంతోష్‌కుమార్, కోట నాగేశ్వర్, కోశాధికారిగా పెర్క రమేశ్ పటేల్, కార్యదర్శులుగా కొమ్మిడి కుమార్‌రెడ్డి, సత్తు శ్రీనివాస్, ఎర్రం సంతోష్‌రెడ్డి, బొంగోని లక్ష్మితో పాటు 34మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

• బాధిత కుటుంబాలకు పరామర్శ

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన నేత కార్మికుడు సంబారి రాంనర్సయ్య, అలాగే ఓల్లాజి నర్సమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. కాగా శుక్రవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఇరు కుటుంబాలను పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, నాయకులు లోక రవీందర్ రెడ్డి, పొలగాని సతీశ్, మెండె మల్లేశం, మేర శ్రీనివాస్, కొండ రవి, గంగిపెల్లి శ్రీను, కొండ విజయ, ముత్యాల వేణు ఉన్నారు.

• అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

పాలకుర్తి: మండల పరిధిలోని కన్నాల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ విజయ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.

• ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడి జన్మదిన వేడుకలు

జ్యోతినగర్: ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచెందర్ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని జ్యోతి భవన్‌లో కమిషన్ సభ్యుడికి పలువురు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు డాక్టర్ దుర్గం నర్సయ్య ఆయనకు శాలువా కప్పి సన్మానించారు.

• పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఓదెల: మండలంలోని కనగర్తి హైస్కూల్‌లో రూ.8లక్షలతో దాస్ సేవాసమితి స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి శుక్రవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంఈవో ఎర్ర రమేశ్ పాల్గొన్నారు.

• టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా కార్యవర్గ సభ్యుడికి సన్మానం

రామగుండం: ఇటీవల జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ అనుబంధం) జిల్లా ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా కొలిపాక మనోహర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రామగుండం పట్టణ పాత్రికేయుల కార్యాలయంలో రామగుండం, అంతర్గాంకు చెందిన పాత్రికేయులు ఆయనను సన్మానించారు. ఐజేయూ రాష్ట్ర ప్రతినిధి కోల లక్ష్మణ్, జర్నలిస్టులు కాసం హరిప్రసాద్, సాయి, ఆరుముళ్ల కనకపాల్, కందుగుల కుమార్ ఉన్నారు.

• రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ కమిషనరేట్ ఎదుట రాజీవ్ రహదారిపై శుక్రవారం రాత్రి లక్ష్మీపురానికి చెందిన తాటికొండ వెంటస్వామి, గోదావరిఖనికి చెందిన న్యాయవాది రాజేశ్ బైక్‌పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. దీంతో తీవ్ర గాయాలైన ఇద్దరిని 108 ద్వారా గోదావరిఖని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు.

• జనగామలో బల్దియా ఉచిత వైద్యశిబిరం

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని జనగామ పట్టణ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం బల్దియా అధికారులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.

• వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ పాలన

సుల్తానాబాద్: వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా పీఎం మోదీ పాలన జరుగుతోందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేశ్ అన్నారు. పెద్దపల్లి పట్టణం సుభాష్ నగర్ శక్తి కేంద్ర పరిధిలో శుక్రవారం వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, పోల్సాని సంపత్‌రావు, మండల అధ్యక్షుడు వేల్పుల రమేశ్, ఉప్పు కిరణ్, మంతెన కృష్ణ, గుడ్ల సతీశ్, గాదాసి సతీశ్, పడాల శ్రీధర్, ముంజ రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, ఆనందరావు, పోగుల రాజు, శివ, సాయి, భాను, గణేశ్, కనుకయ్య పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి పరామర్శ



పరామర్శిస్తున్న కేంద్రమంత్రి సంజయ్

ఎలిగేడు: మండల కేంద్రానికి చెందిన ఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర పూర్వ ప్రముఖ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బూర్ల దక్షిణమూర్తి తల్లి బూర్ల వరమ్మ(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతకు ముందు కేంద్ర మంత్రికి బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి కంకణాల జ్యోతిబసు, గర్రెపల్లి నారాయణస్వామి, గాదె రంజిత్‌రెడ్డి, మల్లారెడ్డి, రాయపాక మనోహర్, వేణుగోపాల్‌రెడ్డి, మల్లారపు అంజయ్య, పరుశరాములుగౌడ్, దామోదర్‌రావు, చౌదరి తిరుపతియాదవ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కోడూరి శ్రీనివాస్, గంగయ్య, సురేందర్‌రెడ్డి, ఆసంపల్లి రవి పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ యోగా కార్యక్రమాలు

గోదావరిఖని: సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు శనివారం స్థానిక జీఎం కాలనీ గ్రౌండ్ గోదావరి కళా ప్రాంగణంలో ఉదయం 7 గంటల నుంచి సామూహిక అంతర్జాతీయ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, సూపర్‌వైజర్స్, అధికారులు, యూనియన్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆర్జీ-1లోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో యోగా దినోత్సవాన్ని మొదటి షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించారు. అందరితో యోగా ప్రతిజ్ఞ చేయించి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

చిన్నయ్య, పెద్దయ్య ఉత్సవాలు



ఉత్సవాల్లో మహిళలు

ఓదెల: వర్షాలు కురవాలని కోరుతూ గ్రామస్తులు ఓదెలలోని ఊరగుట్టకు చిన్నయ్య, పెద్దయ్య ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఏటా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ ఇంటింటా మహిళలు బోనాలతో బయలుదేరి ప్రసాదం సమర్పించి మొక్కులు చెల్లించారు.

సెమ్స్ నేషనల్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

జ్యోతినగర్: జాతీయస్థాయి సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఎన్టీపీసీ విశ్వభారతి, రామగుండం నవోదయ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించారు. జాతీయస్థాయి ఒలింపియాడ్ ఫలితాలను సెమ్స్ కన్వీనర్ అరుకాల రామచంద్రారెడ్డి హైదరాబాద్‌లో ప్రకటించారు. కాగా రామగుండం విద్యార్థులకు జాతీయ ర్యాంకులు రావడంపై విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నవోదయ కరస్పాండెంట్ తిరుపతిగౌడ్, సెయింట్ జోసెఫ్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, విశ్వభారతి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం



టీటీఎస్ అంతర్గాంలో శరణార్థుల ర్యాలీ

రామగుండం: అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం టీటీఎస్ అంతర్గాంలో బర్మా, శ్రీలంక, కాందిశీకులు తమ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. కాందిశీకుల సంఘం అధ్యక్షుడు జమ్ముల రామారావు నాయుడు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వీవింగ్ సొసైటీ నిధులతో నిర్మించుకున్న తాము నివాసముంటున్న క్వార్టర్ పూర్తిగా శిథిలావస్థకు చేరినా నేటికీ ఓనర్‌షిప్ రాలేదన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్‌పటేల్‌కు వినతిపత్రం అందజేశారు.

సింగరేణి వార్తలు

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

గోదావరిఖని: సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఅండ్‌ఎండీ బలరాం నాయక్‌కు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. మారుపేర్ల సమస్య పరిష్కరించి సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. డిస్మిస్డ్ కార్మికులకు మరో అవకాశం కల్పించాలని, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించాలని విన్నవించారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ధర్మపురి, త్యాగరాజన్, దాస్, అక్బర్ అలీ, సెక్రటరీలు ఆల్బర్ట్, సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా విధులకు హాజరవ్వాలి

రామగిరి: బదిలీ వర్కర్లు క్రమం తప్పకుండా రోజువారీ విధులకు హాజరవ్వాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఆదేశించారు. అడ్రియాల లాంగ్‌వాల్ గని ఆవరణలో శుక్రవారం బదిలీ వర్కర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరై ఉద్యోగుల గైర్హాజరుకు గల కారణాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకెళ్లాలని, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ సంస్థ అభివృద్ధికి కషి చేయాలని సూచించారు. పని స్థలాలలో ఏవైనా సమస్యలుంటే సంబంధిత అధికారులకు తెలియజేస్తే, సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రాజెక్టు ఆఫీసర్ కె.జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ సునీల్ కుమార్, పిట్ ఇంజనీర్ సాయినాథ్, డీపీఎం గుర్రం శ్రీహరి, సీనియర్ పీవో రవిచంద్ర, సంక్షేమాధికారి మధు, పిట్ కార్యదర్శులు గంగాధర్, కొమురయ్య, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలు.. ఆరోగ్య ప్రయోజనాలు

- ఎన్టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో వారంపాటు ఉచిత యోగా శిక్షణ



యోగాసనాలు వేస్తున్న యువత

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఆధ్వర్యంలో వారంరోజుల నుంచి నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణకు స్పందన లభించింది. యోగా ఒక వ్యాయామం మాత్రమే కాదు. పలు మానసిక, శారీరక, ఆరోగ్య ప్రయోజనాలను కలిగించే సాధనమని నిపుణులు చెప్తున్నారు. యోగాతో ఒత్తిడి, ఆందోళనల గురించి ఉపశమనం కలిగిస్తుందన్నారు. శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది. పక్షవాతం, గుండెజబ్బులు వంటివి రాకుండా అడ్డుకోవడంలో యోగా ఒక అద్భుతమైన సాధనం. యోగాను 2014లో ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రకటించారు. ఈ సంవత్సరం యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే థీమ్‌తో నిర్వహిస్తున్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో రాయితీ అందించాలి



వినతిపత్రం అందజేస్తున్న అంకరి ప్రకాశ్

సుల్తానాబాద్: జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత, రాయితీ విద్యను అందించాలని టీయూడబ్ల్యూజే (హెచ్143) ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాశ్, టీయూడబ్ల్యూజే (హెచ్143) జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేశ్ కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ నుంచి సర్క్యులర్ ఇస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా జర్నలిస్టుకు ఉన్న ఇద్దరు పిల్లల్లో ఒకరికి ఉచితం, మరొకరికి 50శాతం రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేసేలా చూడాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష విద్యాశాఖ అధికారులతో మాట్లాడారు. జర్నలిస్టు పిల్లలకు ఉచిత, రాయితీ విద్య అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నాయకులు అర్కూటి మల్లేశ్, శిలారాపు కిషన్, తిర్రి తిరుపతిగౌడ్, మేకల సంతోష్, తిర్రి సుధాకర్, అనకట్ల ప్రసాద్, తూర్పాటి శ్రీనివాస్, కోయ్యడ తిరుపతియాదవ్, కత్తెర్ల తిరుపతి పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సుల్తానాబాద్: దేశవ్యాప్తంగా జూలై 9న జరగనున్న సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం కార్మిక సంఘాల జేఏసీ జిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల సతీశ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి నరేశ్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి రాజేందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు లచ్చన్న మాట్లాడారు. దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్మిక సంఘాల నాయకులు రవీందర్, రాజేశం, రమేశ్, వైకుంఠం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికవర్గం జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భిక్షపతి పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరగనుందని తెలిపారు. సమ్మెలో ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్‌ఎఫ్‌సీఎల్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలతో పాటు సంఘటిత, అసంఘటిత, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ట్రాన్స్‌పోర్టు, సర్వీస్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికవర్గం సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, లక్ష్మయ్య, సునీత, రాణి, రాజు, దేవమ్మ పాల్గొన్నారు.

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ వార్షికోత్సవం



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని ఐతరాజుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ వార్షిక వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు కల్యాణం జరిపించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ దీకొండ భూమేశ్, మాజీ సర్పంచ్, నాయకులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన



పిరమిడ్ ఆకారంలో విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: స్థానిక సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ కేడెట్లు, ఇతర విద్యార్థులకు శుక్రవారం యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా యోగాసనాలు వేసి ప్రయోజనాలు వివరించారు. ఎన్‌సీసీ కేడెట్ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్న, పీఈటీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసిన యోగా పిరమిడ్లు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోగ్యమేరి, పీఈటీ వెంకటేశ్, విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ మహాసభ విజయవంతం చేయాలి

సుల్తానాబాద్‌రూరల్: కేరళలో ఈ నెల 27 నుంచి జరిగే ఎస్‌ఎఫ్‌ఐ 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కోరారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ జెండా ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.